విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

మంగళవారం 04 మార్చి 2025 | 8 పేజీలు

ఆధిక్యంలో 'ఆలపాటి'

- కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు
- ముందంజలో కూటమి అభ్యర్థి

విశాలాంధ్ర-బాపట్ల : ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల ఓట్ల లెక్కింపు గుంటూరులోని ఏసీ కళాశాలలో సోమవారం ప్రారంభమైంది. ఫిబ్రవరి 27వ తేదీన ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం శాసనమండలి ఎన్నికల ఓటింగ్ జరిగిన విషయం విధితమే. ఈ ఎన్నికల్లో దాదాపు 69.5 శాతం పోలింగ్ జరిగింది. సుమారు 2.41 లక్షల మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్న విషయం తెలిసిందే. ఎన్నికల కౌంటింగ్‌ను రిటర్నింగ్ అధికారి, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, గుంటూరు జిల్లా సంయుక్త కలెక్టర్ భార్గవ తేజ, డీఆర్వో ఖాజావలి నిరంతరం పర్యవేక్షిస్తూ కౌంటింగ్ సిబ్బందికి అవసరమైన సూచనలు అందించారు. ఉదయం బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ హాలుకు చేర్చి పోలింగ్ అయిన ఓట్లు సరిచూసి వాటిని బండల్లుగా చేపట్టారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్‌కి సంబంధించి మొత్తం 371 ఓట్లు పోలవ్వగా ఇందులో 316 ఓట్లు మాత్రమే చెల్లుబాటు అయ్యాయి. 55 ఓట్లు చెల్లుబాటు కాలేదు. నాన్ వ్యాలిడ్ ఓట్లనే వేరుచేసి వ్యాలిడ్ ఓట్లను మొదటి ప్రాధాన్యత ఓటు ప్రకారం అభ్యర్థులకు కేటాయించిన ట్రేలలో వేసి లెక్కించారు. కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముందంజలో కొనసాగుతున్నారు. మూడో రౌండ్‌లో ఆలపాటి రాజాకు 16,722 ఓట్లు రాగా.. పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావుకు 7,403 ఓట్లు వచ్చాయి. దీంతో మూడో రౌండ్ ముగిసేసరికి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ 30,065 ఓట్ల మెజార్టీతో దూసుకుపోతున్నారు. మొదటి రౌండ్‌లో కూటమి అభ్యర్థి ఆలపాటికి 17,246 ఓట్లు, రెండో రౌండ్‌లో 17,506 ఓట్లు, మూడో రౌండ్‌లో 16,722 చొప్పున రాగా.. తన సమీప ప్రత్యర్థి, పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు తొలి రౌండ్‌లో 7,156, రెండో రౌండ్‌లో 6,710, మూడో రౌండ్‌లో 7403 చొప్పున ఓట్లు సాధించారు. మూడు రౌండ్లు ముగిసేసరికి ఆలపాటి రాజా 30,065 ఓట్ల మెజార్టీతో దూసుకెళ్తున్నారు. మొత్తంగా తొమ్మిది రౌండ్లలో ఓట్ల లెక్కింపు చేపట్టగా.. ఒక్కో రౌండ్‌లో 28వేల చొప్పున ఓట్లు లెక్కిస్తారు.

బాలికల హక్కులు పరిరక్షించాలి

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు : బాలికలు స్వేచ్ఛగా ఎదిగేలా వారి హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా సోమవారం ఒంగోలులోని ప్రభుత్వ ఆసుపత్రి (రిమ్స్) నుంచి నెల్లూరు బస్టాండు సెంటర్ వరకూ నిర్వహించిన క్యాండిల్ ర్యాలీని ఆమె ప్రారంభించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో మహిళలు, నర్సింగ్ కాలేజీ విద్యార్థినులు సుమారు 1000 మంది వరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వారోత్సవాలలో భాగంగా ప్రతిరోజు ఒక ఇతివృత్తంతో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు మిగతా 2 లో ...

అభివృద్ధి కార్యక్రమాలు పటిష్టంగా అమలు చేయాలి

2లో

ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను ఎస్పీ పరిశీలన

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న సందర్భముగా జిల్లా ఎస్పీ దామోదర్ ఒంగోలులోని సెయింట్ జేవియర్స్ స్కూల్ పరీక్షా కేంద్రమును స్వయంగా తనిఖీ చేసి, అక్కడి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు తెలియచేశారు. పరీక్షా కేంద్రంలో మొబైల్ ఫోన్‌లను అనుమతించరాదని, పరీక్షా కేంద్రాల దగ్గరలో జిరాక్స్ సెంటర్లు, ప్రింటింగ్ సెంటర్లు మూయించాలని, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో బయట వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తులు తిరగకుండా చూడాలని, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి విమర్శలకు తావులేకుండా సమర్ధవంతంగా నిర్వహించడానికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.

పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అవసరమైన కనీస వసతులు సమకూర్చాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 67 ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షా సమయంలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని, ప్రత్యేక మొబైల్ పెట్రోలింగ్ బృందాలు మిగతా 2 లో ...

పేదరిక నిర్మూలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

5 లో

ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య

అప్కాస్ రద్దు..ఆలోచనే వద్దు

- ప్రైవేట్, కాంట్రాక్టర్ల చేతుల్లోకి మునిసిపల్ కార్మికులు
- ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ ధర్నా

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్ర ప్రభుత్వం అప్కాస్ విధానం రద్దుచేసి, ప్రయివేట్ కాంట్రాక్ట్ విధానం తేవాలని ప్రకటించడం ఉపసంహరించుకోవాలని ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎస్.డి.సర్దార్ డిమాండ్ చేశారు. ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆప్కాస్ రద్దు విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని. కార్మికులని ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పజెప్పడం సరికాదని ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ఒంగోలు నగరంలో పనిచేసిన మేస్త్రీలందరినీ విధుల్లోకి తీసుకోవాలని ఐదు నెలలైనా పాలకుల స్పందించలేదని, కార్మికులపై రాజకీయ జోక్యం ఆపాలని, కార్మికులందరినీ పర్మిట్ చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఔట్సోర్సింగ్ కార్మికులను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పచెపితే వేతనాలు పీయఫ్ ఈఎస్ఐలు సరిగా చెల్లించరని. కార్మిక వర్గం శ్రమదోపిడికి గురవుతుందని విధానాన్ని విరమించుకోవాలని మున్సిపల్ కార్మికులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించాలని మున్సిపల్ వర్కర్స్ కాలనీలు మిగతా 2 లో ...

అర్జీలపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర-ఒంగోలు : "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"లో వచ్చే అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాలులో నిర్వహించిన "మీ కోసం" కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు ఆర్.గోపాలకృష్ణతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వీటిని ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించాలని స్పష్టం చేసారు. "మీ కోసం" కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో అర్జీదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న ందున ప్రతి ఒక్క అర్జీ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వాటికి అర్ధవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కారం చూపాలని అధికారులకు దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ బి.చిన ఓబులేసు, డిప్యూటీ కలెక్టర్లు జాన్సన్, పార్థసారది, వరకుమార్, విజయజ్యోతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన చిన్నారులు

విశాలాంధ్ర-దర్శి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రెండో రోజు కార్యక్రమంలో భాగంగా సోమవారం జడ్పీబాలికల హై స్కూల్ నందు కిషోర్ బాలికైన గౌరీ శరణ్యకు పుట్టినరోజు కార్యక్రమం నిర్వహించి సిగ్నేచర్ క్యాంపెయిన్ చేయడం జరిగింది అలాగే ఎస్సీ బాలికల హాస్టల్ నందు బాలిక పేరు మీద ఒక మామిడి మొక్కను నాటించడం జరిగింది ఈ కార్యక్రమానికి సిడిపిఓ సిహెచ్ భారతి, హెచ్ఎం ఖాదర్ మస్తాన్ వలి సూపర్వైజర్లు స్కూల్ టీచర్స్ స్థానిక అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది అనంతరం సాయంత్రం క్యాండిల్ ర్యాలీ నిర్వహించి బాలికలని పుట్టనిద్దాం ఎదగనిద్దాం చదవనిద్దాం అనే నినాదంతో ర్యాలీ నిర్వహించడం జరిగింది.

పరీక్షా కేంద్రాలను ఎస్పీ పరిశీలన

(మొదటిపేజీ తరువాయి)

తిరుగుతూ ఉంటాయని, ప్రశ్నపత్రాల తరలింపు, సమాధాన పత్రాలు డిపాజిట్ చెయ్యడానికి తగిన ఎస్కార్ట్ ను ఏర్పాటు చేయడం జరిగిందిని, పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా జరగడానికి పోలీస్ శాఖ తరపునుండి అన్ని చర్యలు తీసుకున్నామని తెలియచేసినారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో అనుమానిత వ్యక్తులు ఉన్నట్లు తెలిస్తే వెంటనే అదుపులోకి తీసుకుంటామని, విద్యా శాఖ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఏ పరీక్షా కేంద్రం వద్దయినా ఎటువంటి చిన్న ఘటన జరిగిన వెంటనే డయల్ 112/100 లేదా జిల్లా పోలీస్ వాట్సాప్ 9121102266 కు సమాచారం అందించాలని ఎస్పీ తెలియచేసారు. జిల్లా ఎస్పీవెంట ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు వన్ టౌన్ సిఐ నాగరాజు, ఒంగోలు తాలూకా ఎస్సై సందీప్ మరియు సిబ్బంది ఉన్నారు.

బాలికల హక్కులు పరిరక్షించాలి

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే 'బాల్యవివాహాల రహిత ప్రకాశం జిల్లా 'ఆవిష్కరణ కోసం ప్రజలలో చైతన్యం కలిగించేలా ఈ క్యాండిల్ ర్యాలీని చేపట్టినట్లు తెలిపారు. కనీసం 18 ఏళ్ల నిండే వరకూ ఆడపిల్లలకు వివాహం చేయకుండా వారిని చదివించాలని తల్లిదండ్రులకు కలెక్టర్ సూచించారు. బాల్యవివాహం చేసుకోబోనని ప్రతి ఆడపిల్ల కూడా సంకల్పం తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. బాలికల ఆరోగ్యము, హక్కులను కాపాడేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనా సుజన్, పలువురు సి.డి.పి.ఓ.లు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలు పటిష్టంగా అమలు చేయాలి

కలెక్టరు ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : జిల్లాలో జరుగుచున్న ఎంఎస్ఎంఈ సర్వే, పి-4 సర్వేలపై ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని, అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టరు ఏ.తమీమ్ అన్సారియా, మున్సిపల్ కమిషనర్లను, ఎంపిడిఓ లను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలసి, గృహ నిర్మాణాల పురోగతి, ఎంఎస్ఎంఈ సర్వే, పి- 4 సర్వే, మిస్సింగ్ సిటిజన్స్ మ్యాపింగ్, సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్, గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య ఏర్పాట్లు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు, జాతీయ ఉపాధి హామీ పథకం అమలు, స్కూల్ టాయిలెట్స్ ఇన్స్పెక్షన్, తదితర అంశాలపై మునిసిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, ఏపీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో జరుగుచున్న ఎంఎస్ఎంఈ సర్వే, పి-4 సర్వేలపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలన్నారు. ఎంఎస్ఎంఈ సర్వే ఈ నెల 15లోగా సర్వే పూర్తి చేయాలని, అలాగే పి - 4 సర్వే ఈ నెల 4వ తేదీలోపు పూర్తి చేయాలని, నిర్దేశించిన గడువులోపు సర్వేలను పూర్తిచేయకుండా అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టరు స్పష్టం చేసారు. గృహ నిర్మాణ పథకంలో లబ్ధిదారులు వేగంగా ఇళ్లను నిర్మించుకునేందుకు చర్యలు చేపట్టడంతో పాటు అవసరమైన పొజిషన్ సర్టిఫికెట్లను త్వరగా మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని కలెక్టరు ఆదేశించారు. సచివాలయ సిబ్బంది అందరూ వంద శాతం బయోమెట్రిక్ హాజరు వేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ హాజరుపై ప్రతి రోజు మానిటరింగ్ చేయాలని జిల్లా కలెక్టర్, ఎంపిడిఓలు, మునిసిపల్ కమీనర్లను ఆదేశించారు. గృహ నిర్మాణాలకు సంబంధించి 90 రోజుల పని దినాలు లక్ష్యం మేరకు కల్పించాలని జిల్లా కలెక్టర్, ఎంపిడిఓలను ఆదేశించారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద జరుగుచున్న పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ, ఎంపిడిఓలు, ఏపీడీలు క్షేత్రస్థాయిలో పర్యటించి ఉపాధి హామీ పనులను పర్యవేక్షించడంతో పాటు ఉపాధి హామీ పథకం కింద కేటాయించిన లక్ష్యాలను ఎప్పటికప్పుడు పూర్తి చేసేలా దృష్టి సారించాలన్నారు. క్షేత్ర స్థాయిలో జరుగుచున్న అభివృద్ధి కార్యక్రమాలు పటిష్టంగా అమలు జరిగేలా ఎంపిడిఓ పూర్తి బాధ్యత వహించాలన్నారు.

ఈ సమీక్షా సమావేశంలో జడ్పి సిఈఓ చిరంజీవి, ఆర్.డబ్ల్యుఎస్ ఎస్ఈ బాలశంకర రావు, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖాధికారి శ్రీనివాస రావు, డిపిఓ వెంకటనాయుడు, డ్వామా పిడి జోసఫ్ కుమార్, సిపిఓ వెంకటేశ్వర రావు, వ్యవసాయ శాఖ జెడి శ్రీనివాస రావు, పశు సంవర్ధక శాఖ జెడి బేబి రాణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర రావు పాల్గొనగా, క్షేత్ర స్థాయి నుండి మునిసిపల్ కమిషనర్లు, డివిఎల్.డిఓలు, ఎంపిడిఓ లు, ఈఓ పిఆర్డిలు, ఏపిఓ పాల్గొన్నారు.

ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద...బ్యాంకర్ల ధర్నా

విశాలాంధ్ర-ఒంగోలు : దేశంలో 9 బ్యాంకు ఉద్యోగుల సంఘాలు 24.03.2025 మరియు 25.03.2025 తేదీలలో యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్స్ (యు.ఎఫ్. బి.యు.) తరపున బ్యాంకుల సమ్మెకు పిలుపునిచ్చారు. ఈ సమ్మె సందర్భంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న ధర్నా కార్యక్రమాలలో భాగంగా ఈరోజు ఢిల్లీలో పార్లమెంట్ (జంతర్ మంతర్) వద్ద బ్యాంకు ఉద్యోగ సంఘాల నాయకులతో పాటు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. తమ యొక్క డిమాండ్లలో ముఖ్యంగా బ్యాంకులోని అన్ని విభాగాలలో తగిన రిక్రూట్మెంట్, వారానికి 5 రోజుల పనిదినాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వర్కెన్, ఆఫీసర్ డైరెక్టర్ల పోస్టుల భర్తీకి కూడా యు.ఎఫ్.బి.యు. డిమాండ్ చేస్తోంది. ప్రధానంగా పార్లమెంట్ (జంతర్ మంతర్ వద్ద జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయిస్ (ఎస్.సి.బి.ఇ) ప్రధాన కార్యదర్శి కా.ఎల్. చంద్రశేఖర్, ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఎ.ఐ.బి.ఇ.ఎ) ప్రధాన కార్యదర్శి కా. సి. హెచ్. వెంకటాచలం, ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్ (ఎ.ఐ.బి.ఒ.సి) ప్రధాన కార్యదర్శి కాగా రూపమ్ రాయ్ మరియు మిగిలిన బ్యాంక్ ఉద్యోగుల సంఘాల ప్రధాన కార్యదర్శులు, ఇతర నాయకులు పాల్గొని పెద్దఎత్తున తమ నిరసనను తెలియపర్చారు. యు.ఎఫ్.బి.యు. తలపెట్టిన తదుపరి నిరసన కార్య క్రమములలో ఉద్యోగులందరూ పాల్గొని జయప్రదం చేయవలసినదిగా నాయకులు కోరారు. 9 బ్యాంక్ ఉద్యోగుల సంఘాల ప్రధాన కార్యదర్శులు యు.ఎఫ్. బి.యు. తరపున డిమాండ్లతో కూడిన మెంమ రాండమ్ను సెక్రెటరీ, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కు అందజేశారు.

అప్కాస్ రద్దు..ఆలోచనే వద్దు

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు శ్రీరామ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో కార్మికుల సమస్యలు తీర్చటంలో పాలకులు అధికారులు విఫలమైయ్యారని కార్మికులపై రాజకీయ కక్ష సాధించే విధానాలు జరిగిన అధికారులు రాజకీయానికి వత్తాసు పలుకుతున్నారని, గత సమ్మె కాలంలో వేతనల పెండింగ్, వేతనాల పెంపు ప్రభుత్వంతో అగ్రిమెంట్ మేరకు వేతనాలు పెంచివ్వాలని, మరణించిన కార్మికుల వారి కుటుంబ సభ్యులను విధుల్లోకి తీసుకోవాలని, ఇంజనీరింగ్ ఒప్పంద సిబ్బందికి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, ఇంజనీరింగ్ కార్మికులకు కూడా హెల్త్ అలవెన్స్ అమలు చేయాలని, పర్మినెంట్ కార్మికులకు మూడు సంవత్సరాలుగా సరెండర్ లీవ్ డబ్బులు ప్రభుత్వం విడుదల చేయాలనీ, బట్టల కుట్టుకూలికి రూ. వెయ్యి పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నాసర్ మాట్లాడుతూ రాష్ట్ర మొత్తం మీద పారిశుద్ధ్య కార్మికులు చేసిన సేవలు మరవరాని అని ఒ పక్క ప్రభుత్వం చెబుతూనే వారి శ్రమను దోచుకుంటున్నారని అలాంటి కార్మికులకు కనీస వేతన అమలు చేయకుండా తక్కువ వేతనం ఇస్తూ దోచుకుంటున్నారని వారికి కూడా కనీస వేతనం అమలు చేయాలన్నారు. ఆదినారాయణ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకి 36 వేల రూపాయలు అమలు చేయాలని కార్మికుల న్యాయమైన సమస్యల ఎస్టీయు పూర్తి మద్దతుగా ఉంటుందని అన్నారు. వినతి పత్రం ఏఐటీయూసీ జిల్లా సమితి తరపున రాష్ట్ర ప్రభుత్వానికి అంద చేయవలసిందిగా డిఆర్ఓ ఓబులేసు కి వినతి పత్రం అందజేశారు కార్యక్రమంలో నాయకులు హరి బాబు,కిరణ్, శేషయ్య, చెన్నయ్య, ఆదినారాయణ, వెంకటేశ్వర్లు, గోపి పాల్గొన్నారు.

14న జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- పార్టీ రాష్ట్ర సమన్వయ కమిటీలో బాలినేనికి స్థానం
- అనకాపల్లి నియోజకవర్గానికి ఇమ్మడి కాశీనాథ్ నియామకం

విశాలాంధ్ర-మార్కాపురం : ఈ నెల 14వ తేదీ పిఠాపురంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరిపేందుకు ఆ పార్టీ రాష్ట్ర కమిటీ పెద్ద ఎత్తున కసరత్తు చేస్తోంది. ఎన్డిఏ కూటమిలో భాగస్వామిగా వున్న జనసేన తొలిసారిగా అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని పార్టీ నాయకత్వం భావిస్తోంది. అందులో భాగంగా 10 మందితో వేడుకలకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలో ప్రకాశం జిల్లా నుండి కీలక నేత, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి అవకాశం లభించింది. అలాగే మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జిగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఇమ్మడి కాశీనాథ్‌కు కూడా ఆ పార్టీ అధినేత, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీలో బాధ్యతలు అప్పజెప్పారు. అందులో భాగంగా ఉత్తరాంధ్ర జిల్లాలో ఒకటైన అనకాపల్లి నియోజక వర్గంలో జరుగు పార్టీ సమావేశానికి కాశీనాథ్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఈ మేరకు పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు రాజకీయ కార్యదర్శి పి.హరి ప్రసాద్ ఆదివారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. కాశీనాథ్ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా అనకాపల్లి నియోజక వర్గానికి సమన్వయ కర్త తనను నియమించడం చాల ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌లకు ధన్యవాదాలు తెలుపుతున్నానని కాశీ నాథ్ అన్నారు. కాశీనాథ్‌ను అనకాపల్లి నియోజక వర్గానికి పార్టీ తరపున సమన్వయ కర్తగా నియమించడం పట్ల ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కొండపి పొగాకు బోర్డ్‌ను సందర్శించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు

విశాలాంధ్ర-కొండపి : స్థానిక పొగాకు వేలం కేంద్రాన్ని సోమవారం భారత పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు సందర్శించారు. శ్రీధర్ బాబు కొండేపి పొగాకు బోర్డు ఆఫీసు ప్రాంగణంలో ఒక మొక్కను నాటి, పర్యావరణ ప్రాముఖ్యతను వివరించటం జరిగినది. తదుపరి పొగాకు బోర్డు అధికారులతో అంతర్గత సమావేశము నిర్వహించి రాబోయే 2025 వేలం సీజనకు సంబంధించిన పనులు మరియు సంసిద్ధతను గురించి తెలుసుకోవడం జరిగినది. శ్రీధర్ బాబు పదోన్నతి పై వేరే ఆఫీసుకు బదిలీ అయిన సందర్భాన్ని దృష్టిలో ఉంచుకొని కొండపి పొగాకు వేలంకేంద్రం పరిధిలోని పొగాకు రైతులు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా రైతు నాయకులు అందరూ మాట్లాడుతూ బదిలీపై ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గారు పొగాకు బోర్డులో రైతులకు 7 సంవత్సరముల నుండి చేసినటువంటి సేవలను గుర్చి కొనియాడారు. అనంతరం శ్రీ అద్దంకి శ్రీధర్ బాబుకి రైతులు బోర్డ సిబ్బంది పుష్పగుచ్చాలు శాలువలు మరియు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించటం జరిగినది. ఈ కార్యక్రమంలో వేలంకేంద్రం నిర్వహణ అధికారి పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణ దిశగా ఆలోచించాలి

విశాలాంధ్ర-మార్కాపురం : ప్రతి విద్యార్థి నూతన వస్తువును తయారుచేసేలా, నూతన ఆవిష్కరణలు సృష్టించే దిశగా ఆలోచించాలని జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఏనుగుల రవికుమార్ పిలుపునిచ్చారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సైన్స్ డే వారోత్సవాలను సోమవారం పట్టణంలోని వాసవి విద్యానికేతన్‌లో నిర్వహించారు. ఏనుగుల రవికుమార్ మాట్లాడుతూ సైన్సు పట్ల ఆసక్తి కనబరుస్తూ విద్యార్థులు భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా తయారుకావాలన్నారు. అనంతరం చెకుముకి సంబరాలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను ఆ పాఠశాల కరస్పాండెంట్ కందేపు రంగయ్య చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సైన్సు ఉపాధ్యాయురాలు అపర్ణ, జన విజ్ఞాన వేదిక యూత్ నాయకులు ఏనుగుల శివ తదితరులు పాల్గొన్నారు.

మాదిగ అమరుల సంస్మరణ ర్యాలీ

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తిలో మాదిగల సంస్మరణ కార్యక్రమం ఆదివారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎంఈఎఫ్, ఎమ్మెస్ ఎఫ్, ఆధ్వర్యంలో చీమకుర్తి క్రిస్టియన్ పాలెం నుంచి పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబేద్కర్ బొమ్మ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు తొరటి ఆనంద్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ నాయకులు బొంత ఏసుదాస్, మండల నాయకులు జడ విజేయ్, ఆనంద్, గంగయ్య, జకరయ్య వంశీ పాల్గొన్నారు.

విద్యార్థులకు డిబేట్ పోటీలు

విశాలాంధ్ర-కొమరోలు : మండల కేంద్రమైన కొమరోలులోని ఎస్ బి ఎన్ ఆర్ ఎం పాఠశాలలో మహిళ దినోత్సవ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు సోమవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో డిబేట్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా డిబేట్ పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ పవన్ కుమార్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నిజాయతీ చాటుకున్న ఆటో డ్రైవర్

విశాలాంధ్ర-పామూరు : గుర్తుతెలియని ప్రయాణికుడు ల్యాప్టాప్ బ్యాగ్ పోగొట్టుకున్నారు. రోడ్డు పక్కన పడి ఉన్న ల్యాప్టాప్ బ్యాగు ఒక ఆటో డ్రైవర్ కి కంటబడింది. ఆ బ్యాగును ఎస్సైకి టి కిషోర్ బాబుకు అప్పగించి తన నిజాయితీని ఆటో డ్రైవర్ లెక్కన బోయిన నారాయణ చాటుకున్నాడు. ఎస్సై టి కిషోర్ బాబు తెలిపిన వివరాలు ప్రకారం స్థానిక నెల్లూరు రోడ్ లో గల విరాట్ నగర్ జంక్షన్ వద్ద రోడ్డు ప్రక్కన గుర్తు తెలియని

ప్రయాణికులు లాప్టాప్ బ్యాగ్ పోగొట్టుకున్నారు. పట్టణానికి చెందిన లక్కన బోయిన నారాయణ అను ఆటో డ్రైవర్ అటుగా వెళ్తుండగా బ్యాగ్ కంటబడింది. ఎస్సై టి కిషోర్ బాబు మాట్లాడుతూ ఎవరైనా లాప్టాప్ బ్యాగ్ ఆ ప్రాంతంలో పోయి ఉంటే సంబంధించిన ఆధారాలు తీసుకొని పామూరు పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవలసిందిగా కోరారు.

మసీదుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు

విశాలాంధ్ర - కనిగిరి: పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన నేపథ్యంలో కనిగిరి నియోజకవర్గం పరిధిలోని మసీదులు, ప్రార్థన మందిరాల వద్ద ప్రత్యేక వసతులు ఏర్పాటు చేయాలని నియోజకవర్గ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి సోమవారం అధికారులను ఆదేశించడం జరిగింది. ముస్లింల ఉపవాస దీక్షలను దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని హెూటల్స్, పాల దుకాణాలు, రెస్టారెంట్లు, హలీం సెంటర్లను తెల్లవారుజాము మూడు గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు తెరిచి ఉంచే సదుపాయం కల్పించాలని. అలాగే మసీదులు ప్రార్థన ఆలయాల వద్ద విద్యుత్ నిరంతరాయం ఉండే విధంగా చూడాలన్నారు. అదేవిధంగా శానిటైజేషన్, మంచినీటి సౌకర్యాలు, భద్రత ఏర్పాట్లను కట్టుదిట్టం చేయాలని అధికారులను ఆదేశించారు. ముస్లింల మత పెద్దలు మరియు ఇమాములతో అధికారులు సమావేశం ఏర్పాటు చేసి వారి సలహాలు సూచనలు తీసుకొని వాటికి అనుకూలంగా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని తెలియజేయడం జరిగింది.

మహిళా దినోత్సవ వారోత్సవాలు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని పేర్నమిట్ట 42వ డివిజన్ శాంతినగర్ నందు సోమవారం అంతర్జాతీయ మహిళా దిన వారోత్సవాల్లో భాగంగా ఐసిడిఎస్ పెర్నమిట్ట సెక్టార్ సూపర్వైజర్ రమ ఆధ్వర్యంలో ర్యాలీ ప్రతిజ్ఞ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సరస్వతి మహిళా పోలీస్ సింగమ్మ అంగన్వాడీ టీచర్లు రమా కామేశ్వరి తల్లులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి ఎంపీడీవో ఆఫీసులో సోమవారం మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా సోమవారం బాల్యవివాహాలు పై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అధికారులు ప్రజల సంతకాలను సేకరించారు. తదనంతరం ఎంపీడీవో ఆఫీస్‌లో మొక్కలు నాటారు. ఎమ్మార్వో బ్రహ్మయ్య, ఎంపీడీవో రాఘవేంద్ర, ఐసిడిఎస్ అధికారి కే. ప్రమీల, ఆర్.పిచ్చమ్మ, ఏ డబ్ల్యు డబ్ల్యు ఎస్, తల్లులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలపై దాడి నిందితులను అరెస్టు చేయాలి

విశాలాంధ్ర- తాళ్లూరు: చింతల పాలెం ఉమ్మడి గడ్డ భూ ఆక్రమణ ఎస్సీ, ఎస్టీలపై దాడి నేపథ్యంలో నమోదు అయిన కేసులో నిందితులను దర్శి డీఎస్పీ లక్ష్మి నారాయణ విచారించారు. బాధితులు ఎండ్ల మల్లయ్య ముతాను ఆరెస్ట్ చెయ్యాలని న్యాయం చెయ్యాలని పలు మార్లు విన్న వించారు. దళిత నాయకులు నీలం నాగేంద్రం, దార అంజయ్యలు పలుమార్లు ఉన్నతాధికారులను కలిసి కేసు ప్రాముఖ్యతను, బాధితుల బాధను వివరించారు. బాధితులను విచారించేందుకు సోమవారం దర్శిలో డీఎస్పీ కార్యాలయంలో హాజరు అయి పరిస్థితిని వివరించినట్లు మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దార అంజయ్య తెలిపారు. దళిత నాయకులు కాకుమాను రవి, బాధితులు వేము బాలమ్మ ఇట్టా రూతమ్మ, కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలకు నాలుగు ట్రాక్టర్లు

విశాలాంధ్ర - తాళ్లూరు: స్వచ్ఛ ఆంధ్రలో బాగంగా స్వచ్ఛ కార్పొరేషన్లో మంజూరు అయిన ట్రాక్టర్లను దర్శి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్ సాగర్‌లు ఆయా పంచాయతీలకు అందజేయనున్నట్లు ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు తెలిపారు. మండలంలో లక్కవరం, నాగంబొట్ల పాలెం, శివ రామపురం బొద్దికూరపాడు పంచాయతీలకు స్వచ్ఛ కార్పొరేషన్ ద్వారా ట్రాక్టర్లు మంజూరు అయ్యాయి. కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు, మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మి రెడ్డి ఓబులు రెడ్డి, కాగం కొండా రెడ్డి, మేడగం వెంకటేశ్వర రెడ్డి, రాచకొండ వెంకట రావులు ఒక ప్రకటనలో కోరారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com మంగళవారం 04 । మార్చి । 2025

వివాహ వేడుకల్లో బీజేపీ నేతలు

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని ఎడమకల్లులో జరిగిన బద్దీటి వారి వివాహ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి శెట్టి ఉదయ్ శంకర్, ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, మాజీ బద్వేల్ ఎమ్మెల్యే కమలమ్మ, భర్త ప్రభాకర్ పాల్గొని వధూ వరులను ఆశీర్వదించారు. నూతన వధూ వరులు సుఖ సంతోషాలతో జీవించాలని, అంతే కాకుండా వారికి ఆ భగ వంతుడు అష్ట ఐశ్వర్యాలు, ఆయు ఆరోగ్యాలు సంపూర్ణంగా ప్రసాదించాలని కోరుతూ దీవెనలు అందించారు.

ప్రైవేటు కార్యక్రమంలో 'కదిరి పార్థసారథి'

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ఆనికాలపల్లి గ్రామానికి చెందిన కామిరెడ్డి చిన్న వెంకటరెడ్డి దశ దిన ఖర్మ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు విద్యాసంస్థలు సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి పాల్గొని వెంకట రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీటీసీ సభ్యులు మునగల నారాయణ రెడ్డి, మూరం కాశిరెడ్డి, చెన్నయ్య, సిరాజ్ పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ బాలికల వసతి గృహాన్ని సందర్శించిన కదిరి పార్థసారథి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కదిరి బాబురావు విద్యాసంస్థలు సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి వారి సొంత నిధులతో నిరహిస్తున్న బాలికల వసతి గృహాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారి వసతి, భోజన సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకొని పరీక్షల్లో రాణించి మంచి మార్కులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు తిరుపతయ్య, ఉపాధ్యాయులు వెంకట రామయ్య, రవిబాబు, రవీంద్ర, నాగేశ్వర రావు, కొండయ్య, మాజీ ఎంపీటీసీ మునగాల నారాయణ రెడ్డి, మూరం కాశిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు మాజీ జడ్పీటీసీ బొల్లా వర్ధంతి

విశాలాంధ్ర-పామూరు రూరల్ :

మాజీ జెడ్పిటిసి, మహాలక్ష్మి మిల్క్ డైరీ అధినేత స్వర్గీయ బొల్లా మాల్యాద్రి చౌదరి వర్ధంతి వేడుకలను మంగళవారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో నిర్వహి స్తున్నట్లు టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు జరుగు మాల్యాద్రి చౌదరి వర్ధంతి వేడుకలకు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొనాలని కోరారు.

ప్రజా ఫిర్యాదులపై సత్వర న్యాయం అందించాలి

జిల్లా ఎస్పీ దామోదర్

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజా ఫిర్యాదులను పరిష్కరించుటకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ పోలీస్ అధికారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని పలు ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రజలు వారి ఫిర్యాదుల గురించి జిల్లా ఎస్పీ దామోదర్, పోలీస్ అధికారులకు విన్నవించుకున్నారు. నడవలేని పరిస్థితిలో వచ్చిన ఫిర్యాదుదారులతో ముఖా ముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి సవి వరంగా అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అందిన ఆయా ఫిర్యాదులపై జిల్లా ఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా కుటుంబ కలహాలు,

భర్త/అత్తారింటి వేధింపులు, చీటింగ్/జాబ్ ఫ్రాడ్, భూ వివాదాలు, ఇతర సమస్యల గురించి ప్రజా ఫిర్యాదులు వచ్చాయి. ఉద్యోగాల కోసం ఎదురుచూసే యువత అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని కొంత మంది వ్యక్తులు ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి సులభంగా వారిని మోసం చేస్తున్నారని, అలాంటి వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. మాయ మాటలు చెప్పి జాబ్ మోసాలకు పాల్పడే వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని తన కుమార్తె వివాహం/చదువు నిమిత్తం దాచుకున్న ఐదు లక్షలు డబ్బులు చీమకుర్తి మండలానికి చెందిన ఒక వ్యక్తి గృహం కొనుగోలు నిమిత్తం అప్పుగా తీసుకొని నాలుగు నెలలు తిరిగి ఇస్తానని చెప్పి, మూడు సంవత్సరాల గడుస్తున్నా ఇవ్వటం లేదని, డబ్బులు అడుగుతుంటే దాడి చేయటానికి వస్తున్నారని నేలటూ రుకు చెందిన ఒక మహిళ ఫిర్యాదు. తనతో పాటు మరో ఐదుగురికి ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి ఎంప్లాయిమెంట్ ఆఫీస్ కు చెందిన ఒక వ్యక్తి ఒక్కొక్కరి వద్ద నుండి రూ.1,50,000/- డబ్బులు తీసుకొని, ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేయడమే కాకుండా కట్టిన డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని, తనకు న్యాయం చెయ్యమని దర్శి చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రూరల్ సీఐ యన్.శ్రీకాంత్ బాబు, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ శ్రీకాంత్, సీఐ జగదీష్, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తాన్, ప్రభాకర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారికట్లలో పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని చిన్నారికట్ల గ్రామ పంచాయతీలో సర్పంచి జి.అనురాధ పంచాయతీ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. గ్రామంలోని వీధులను శుభ్రం చేయించి బ్లీచింగ్ సున్నం చెల్లించారు. అక్కడక్కడ ఉన్న చెత్త దిబ్బలు తొలగించారు కాలువల్లోని మురుగునుతొలగించి తడి చెత్త పొడి చెత్తను గ్రీన్ అంబాసిడర్లు సేకరించారు. ఈ కార్యక్రమాన్ని ఈవోపీఆర్డీ శ్రీదేవి పర్యవేక్షించారు.

రైతులు ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలి

విశాలాంధ్ర-సంతనూతలపాడు :

ప్రతి రైతు వెంటనే ఆయా గ్రామ సచివాలయాలలో ఈ క్రాప్ట్ నమోదును చేయించుకొని ప్రభుత్వ సబ్సిడీ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఒంగోలు సహాయ సంచాలకులు బి.రమేష్ బాబు తెలిపారు. మండలంలోని స్థానిక మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణ నందు సంతనూతల పాడు చీమకుర్తి మండలాల వ్యవసాయ శాఖఅధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు రైతు సేవా కేంద్రాల సిబ్బందితో జరిగిన సమీక్ష సమావేశ కార్యక్రమానికి హాజరై వారు మాట్లాడుతూ రబీ సీజనులో పొలం సాగు చేసి యుండి ఇంకా ఈ పంట నమోదు, ఈకేవైసీ పూర్తి కాకుండా మిగిలి ఉన్న రైతులకు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. పంట కోత ప్రయోగాలు సకాలంలో జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపారు. ముఖ్యంగా రైతు వారి రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ముందుగా భూ యజమానులు భూ రికార్డులు సరిగా ఉన్న రైతులను గుర్తించి వారికి వెంటనే రైతు వారి రిజిస్ట్రేషన్లు పూర్తిచేయాలని తెలిపారు. పీఎం కిసాన్ సంబంధించిన ఈ కేవైసీ మరియు రైతు స్వతహాగా చేసుకున్న రిజిస్ట్రేషన్లు పరిశీలించి వాటిని కూడా పూర్తి చేయాలని తెలియజేశారు. తీసిన మట్టి నమూనాలను భూసార పరీక్ష కేంద్రం ఒంగోలునకు చేర్పవలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవోలు వ్యవసాయాధికారులు పి పావని డివి భాస్కర్ వ్యవసాయ విస్తరణ అధికారులు ఎస్ వెంకటరావు బికెవి సుబ్బారెడ్డి పి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పేదలకు సహాయం చేయాలి

మారెళ్ళ సుబ్బారావు

విశాలాంధ్ర-ఒంగోలు : సమాజం సమతుల్యత కావాలంటే పేదలకు సహాయం అందించాలనీ, తద్వారా అభివృద్ధిలో వారు భాగస్వామ్యం ఉంటుందని మానవతా సేవా సంస్థ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు అన్నారు. సాగర్ హోటల్ అధినేత దేవా రెడ్డి తిరుపతిరావు మూడవ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు దేవా రెడ్డి శరత్ బాబు ఆధ్వర్యంలో సోమవారం ఒంగోలు సంతపేటలోని శివం శరణాలయంలో వృద్ధులకు ఒకరోజు మూడు పూటలా పౌష్టికాహారంతో కూడిన భోజనం అందించారు. శివం సంచార వాహనం ద్వారా ఒంగోలు నగరంలోని 300 మంది అనాథలకు యాచకులకు అన్నదానం నిర్వహించారు. ఈ సేవ కార్యక్రమంలో శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి. సినీ నటులు దన్నారపు మస్తానావు. డాక్టర్ గోదాసు నాగేశ్వ

రరావు సంజీవి, కొపోలు వెంకటేశ్వర్లు ప్రముఖులు పాల్గొని తిరుపతిరావుకి ఘనంగా నివాళులర్పించారు.

భైరవకోన జలపాతంలో పడి కణితి మృతి

విశాలాంధ్ర-సీఎస్‌పురం :

భైరవకోన జలపాతంలో పడి కణితి మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కనిగిరి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ టి ఉమా మహేశ్వర్ రెడ్డి కథనం ప్రకారం అంబవరం ఫారెస్ట్ సెక్షన్ పరిధిలో ఉన్న భైరవకోన పుణ్యక్షేత్రంలో ప్రమాదవశాత్తు కొండపై నుండి జారిపడి కణితి మృతి చెందిందని కణితి మృతి చెందిన సంఘటన తెలుసుకున్న అంబవరం సెక్షన్ సిబ్బంది అటవీ శాఖ ఉన్నతాధికారులు తెలియజేయడంతో వారి ఆదేశాల మేరకు కణితికి పంచనామా నిర్వహించి మండల పశువైద్యాధికారి పోస్టుమార్టం నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం ఖననం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భైరవకోన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఏవో అలీమ్ భైరవకొండ బీట్ ఆఫీసర్ బ్రహ్మయ్య పశువైద్య సిబ్బంది బి ఆదినారాయణ రాజేష్ పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర - మార్టూరు : ప్రతి విద్యార్థి చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని శ్రీనివాస విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీనివాస్ అన్నారు. మార్టూరులోని శ్రీనివాస విద్యాసంస్థల ఆవరణలో స్కూల్ ఫేర్వెల్ అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచిగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ప్రధానోపాధ్యాయులు పొట్రు సురేష్, ఉపాధ్యాయులు పొత్తూరి అశోక్ రంగారావు, కే. తిరుమలరావు, మాచవరం శ్రీనివాసరావు, సలగల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష కిట్లు అందజేత

విశాలాంధ్ర - చెరుకుపల్లి : పాఠశాల విద్యార్థులకు దాతల వితరణ అభినందనీయమని చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాటూరి లక్ష్మీనారాయణ అన్నారు. నగరం గ్రామానికి చెందిన ఉప్పల కాసులు వారి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పదో తరగతి విద్యార్థులకు పరీక్షల కిట్‌ను అందచేశారు. దాతలకు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ఆడపిల్లను చదవనిద్దాం, ఎదగనిద్దాం అనే నినాదంతో ప్రభుత్వం వారి సంక్షేమానికి ఎన్నో చట్టాలను రూపకల్పన చేసిందని పల్లపట్ల ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ ఎం.అనసూయ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన, చదువు యొక్క ప్రాముఖ్యత వివరించారు. విద్యార్థులతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాటూరు లక్ష్మీనారాయణ, పోలేరమ్మ గుడి ప్రధాన అర్చకులు వల్లూరి శంకర్, అంగన్వాడీ సిబ్బంది, పాఠశాల బాలికలు పాల్గొన్నారు.

మొరవాగుపాలెంలో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : గత కొన్ని సంవత్సరాలుగా రాంబట్లవారి పాలెం పంచాయతీ మొరవాగుపాలెం గ్రామానికి వెళ్లే రహదారి గుంతల మయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామ పట్టణ పార్టీ అధ్యక్షుడు అలుమోలు చిరంజీవి రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ సమస్యను గత కొన్ని సంవత్సరాలుగా పాలకులకు, అధికారులకు తెలియ జేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ సమస్యను మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకు వెళ్లామని ఆయన వెంటనే స్పందించి రహదారిని సరి చేయించారన్నారు. గ్రామ ప్రజల తరపున రహదారి మరమ్మతులకు సహకరించిన మంత్రి సోదరులు అనగాని శివప్రసాదు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బిట్టు సాంబిరెడ్డి, ఐటిడిపి అధ్యక్షులు అలుమోలు దుర్గారెడ్డి పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర - యద్దనపూడి : బాల్యంలో బాలబాలికలు పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యంగా ఎదగాలని సూపర్‌వైజర్ సీహెచ్ సుజాత సూచించారు. మండలంలోని అనంతవరం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు నిర్వహించారు. పాఠశాల బాలబాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వ్యక్తి గత, పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు.

ఆరోగ్యం పట్ల బాలబాలికలకు అవగాహన కల్పించారు. విద్యార్థి దశ ఎంతో కీలక మైనదని, చదువు, ఆటలపై దృష్టి కేంద్రీ కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు తేళ్ల రమాదేవి తులసి, భూలక్ష్మి, తల్లులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య

విశాలాంధ్ర - చీరాల : పేదరిక నిర్మూలన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. సోమవారం చీరాల పద్మశాలి కళ్యాణ మండపంలో ఏంఎస్ఏం ఈ మెగా మేళ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యే సమాజంలో మార్పునకు కారణమని బ్యాంకులు మానవ ఆర్థిక వ్యవస్థలో మార్పునకు కృషి చేస్తాయన్నారు. కేంద్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలనకు కృషి చేస్తుందని, వివిధ రూపాలలో బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తాయని చిన్న మొత్తాల సెక్యూర్టీ లేకుండా రుణాలు మంజూరు చేస్తాయని, అధిక మొత్తంలో రుణాలు మంజూరు కావాలంటే తిరిగి సక్రమంగా చెల్లించి అధిక మొత్తంలో రుణాలు పొందాలన్నారు. ఏదైనా చెయ్యగలను అనే సంకల్పంతో యువత ఆర్థికంగా ఎదిగేందుకు ముందుకు రావాలని, కఠిన పరిస్థితులు సైతం ఎదుర్కొని అనుకున్న లక్ష్యాన్ని చేదించాలన్నారు. పేదల జీవితాల్లో మార్పు కోసం ప్రభుత్వాలు కష్టపడుతున్నాయని, ప్రభుత్వ కృషికి అనుగుణంగా బ్యాంకుల ద్వారా రుణాలు పొందిన పౌరులు చక్కగా తిరిగి చెల్లించి ఆర్థికంగా వృద్ధి చెందాలన్నారు. యువత పేదరికాన్ని నిర్మూలించుకునే దిశగా అడుగులు వేయాలని, మహిళా సాధికారత దిశగా మెప్మా, డ్వాక్రా ద్వారా రుణాలు పొంది మహిళలు సైతం రాణించాలన్నారు. బ్యాంకు అధికారులు, కూటమి నాయకులు, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర - రేపల్లె : ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ పరీక్షలు రేపల్లె పట్టణంలోని మూడు పరీక్ష కేంద్రాల్లో ప్రారంభమైనవి. పరీక్షకు అర్ధగంట ముందే విద్యార్థులు కళాశాలకు వచ్చి తమ హాల్ టికెట్లు చూసుకుని కేటాయించిన రూములకు అరగంట ముందే పరీక్షా కేంద్రాల్లో చేరుకున్నారు. ఈ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను విధిస్తూ పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాలకు దగ్గర్లో ఎవరిని అనుమతించకుండా బందోబస్తు ఏర్పాట్లు డిఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సీఐ మల్లికార్జునరావు పర్యవేక్షణలో ఎస్సై రాజశేఖర్ ఇతర పోలీసు మహిళా పోలీసులు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. పరీక్ష కేంద్రానికి లోపలికి వెళ్లే విద్యార్థులను మెయిన్ గేటు వద్ద పోలీసులు చెకింగ్ చేసి పరీక్షా కేంద్రానికి అరగంట ముందుగానే పంపుతున్నారు. విద్యార్థులతో కోలాహలంగా పరీక్షా కేంద్రాల వద్ద సందడి వాతావరణం నెలకొంది. విద్యార్థులు తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలపై పరీక్షా కేంద్రానికి తీసుకు వచ్చారు. పరీక్షలు 12 గంటలకు పూర్తయిన వెంటనే మరల తల్లిదండ్రులు తమ పిల్లలను పరీక్షా కేంద్రం నుండి వెంట తీసుకుని వెళ్లటం కనిపించింది.

విద్యార్థుల విషయంలో తల్లి దండ్రులు కడుశ్రద్ధతో ఉండి వెంట తీసుకుని వెళ్లడం కనిపించింది. ఈనెల 15వ తేదీ వరకు ప్రథమ ద్వితీయ ఇంటర్ పరీక్షలు జరుగుతాయని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణకుమారి తెలిపారు.

బాల్య వివాహాలను నిర్మూలించాలి

ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి సుచిత్ర

విశాలాంధ్ర - రేపల్లె : బాల్య వివాహాలను నిర్మూలించి అరికట్టటములో ప్రజలు భాగస్వాములు కావాలని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి సుచిత్ర అన్నారు. సోమవారం ఐసీడీ ఎస్ కార్యాలయంలో బాల్య వివాహాల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళా శిశుసంక్షేమ అధికారి వారి ఆదేశాలు మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవా లలో భాగంగా కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాల నిర్మూలన వాటిపై అవగాహన గురించి ప్రచారంలో భాగంగా ప్రముఖులతో సంతకాల సేకరణ, కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి బాల్య వివాహాలపై ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, కార్యాలయ సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

5న 'ఆదరణ త్రీ' కార్యక్రమం

విశాలాంధ్ర-కురిచేడు : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ కార్పొరేషన్ ఆదరణ త్రీ కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని ఎంపీడీవో సతీష్ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వారి ఆదేశాల మేరకు ఈ నెల 5వ తేదీ నా స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయపు సమావేశపు హాలు నందు ఉదయం 11 గంటలకు సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సమావేశానికి అందరూ హాజరు కావాలని బీసీ కార్పొరేషన్ ఆదరణ త్రీ కులవృత్తి సంఘాలతో మండల స్థాయి సమావేశంలో ఆధునిక పనిముట్లు వాటి నాణ్యత కంపెనీల ఏజెన్సీల వివరాలు సేకరించుట ఈ విషయమై చర్చించుట జరుగుతుందని తెలియజేశారు. బీసీ కార్పొరేషన్ ద్వారా చేతివృత్తుల వారు దరఖాస్తుదారులు ఈ సమావేశానికి రావాలని ఆయన తెలిపారు.

తాగునీటి కోసం నిధులు మంజూరు

విశాలాంధ్ర - యద్దనపూడి : పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చొరవతో మండలంలో పలు గ్రామాలకు జలజీవన్ మిషన్ పథకం కింద ఆరు గ్రామాలకు రూ.4.84 కోట్లు మంజూరైనట్లు టిడిపి నాయకులు నల్లపనేని రంగయ్య చౌదరి, కనపర్తి నాగేశ్వరరావు, గుదే తారక రామారావు, కొరిటాల వంశీకృష్ణ తెలిపారు. గ్రామాలలో ఓవర్ హెడ్ ట్యాంకులు, పైప్ లైన్ నిర్మాణం, ఇంటింటికి, కుళాయి, ఫిల్టర్ బెడ్లు, మరమ్మతులు కోసం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో రూ.4.84 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. యద్దనపూడికి రూ.168.20 లక్షలు, గన్నవరంకు రూ.91.90, పూనూరుకు రూ. 94.30 లక్షలు, అనంతవరం రూ.43.40, జాగర్లమూడి రూ.86.09 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూరిశెట్టి శ్రీనివాసరావు, షేక్ బాజీ, కొండల రాయుడు, వంకాయలపాటి సుబ్బారావు, వరద బాబు, ఈరప్పనేని వాసు, డి వీరయ్య చౌదరి, నిమ్మల సాంబశివరావు, పోపూరి హనుమంతరావు, పోపూరి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ

- ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి

విశాలాంధ్ర - నిజాంపట్నం : మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంపీడీవో ఎన్. నాగలక్ష్మి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అర్హులైన మహిళలకు 90 రోజుల పాటు కుట్టు శిక్షణ ఇచ్చి తదనంతరం ఉచితంగా కుట్టు మిషన్లు అందజేస్తారని చెప్పారు. బీసీ, ఈడబ్ల్యూఎస్, ఈబీసీలకు సంబంధించిన రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ సామాజికవర్గాలకు చెందిన అర్హులైన మహిళలందరూ తమ సమీప సచివాలయాల్లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

రేపు విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర-చీమకుర్తి : మంగళవారం నాలుగో తేదీ మండలం లో 33 /11 కెవి సబ్ స్టేషన్ రేపు సాయంత్రం రెండు గంటలకు నుండి ఐదు గంటల వరకు చీమకుర్తి టౌన్ మరియు బండ్లమూడి, తొరగుడిపాడు, ఎర్రగుడిపాడు మంచికలపాడు, పాటి మీద పాలెం, నాయుడుపాలెం గ్రామాలకు చెందిన గృహ, గృహేతర ఇండస్ట్రియల్ వినియోగదారులకు విద్యుత్ అంతరాయం కలుగుతుంది. వినియోగదారులు సహకరించాలని ఆర్.మోహన్‌రావు తెలియజేశారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

విశాలాంధ్ర-ఒంగోలు : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళల భద్రత కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అంతర్జాతీయ మహిళా వారోత్సవాలలో భాగంగా వివిధ స్కూల్ మరియు కాలేజీలలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ' మహిళల సాధికారత, హక్కులు, సమానత్వం'ప్రస్తుత సవాళ్ల వంటి కీలక అంశాలపై తమ అభిప్రాయాలను వ్యాస రచన పోటీల ద్వారా వ్యక్తీకరించారు. పోలీస్ అధికారులు విద్యార్థులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. సమాజంలో మహిళల పాత్ర, రక్షణ, హక్కుల గురించి అవగాహన కల్పించడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. మహిళా చట్టాలు, ఫోక్సో ఆక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బాడ్ టచ్, సామాజిక మాధ్యమాలు మరియు సైబర్ క్రైమ్స్‌పై తీసుకోవలసిన జాగ్రత్తలు అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలు/చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్‌లైన్ నెంబర్లకు కాల్ చేసి పోలీసులు సహాయం పొందాలన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్:1098, ఉమెన్ హెల్ప్ లైన్:181,పోలీస్ హెల్ప్ లైన్:100 / 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్:1930, పోలీస్ కంట్రోల్ రూమ్ : 9121102266 తెలియజేశారు.

జీవీపీలను పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి పురపాలక సంఘం 1వ డివిజన్‌లో జివిపిలను మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న పరిశీలించారు. ప్రజలను అక్కడి పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. అధికారులకు జివిపి ప్రాధాన్యతను తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ తమ ఇళ్ళ నుండి వచ్చే చెత్తను జివిపిలోనే వేయాలని ఆయన సూచించారు. పరిశుభ్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని ప్రతి ఒక్కరూ గమనించి పరిశుభ్రతను పాటించాలని చెప్పారు. పట్టణాన్ని శుభ్రంగా ఉంచడంలో మున్సిపాలిటి వారికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి

విశాలాంధ్ర-పెదనందిపాడు: గుంటూరు ఛానల్ పొడిగింపు కొరకు ఉద్యమకాలంలో మహిళలు, ఇతరు లపై పెట్టిన అక్రమకేసులను ఎత్తివేయాలని నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు కొల్లా రాజమోహన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సోమేశ్వరస్వామి కళ్యాణమండపం నందు సోమవారం నిర్వహించిన నల్లమడ రైతుసంఘం సమావేశంలో బడ్జెట్లో గుంటూరు, ఛానల్ పొడిగింపునకు 100 కోట్లు కేటాయింపునకు కృషి చేసిన కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్, స్థానిక ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు కు నల్లమడ రైతు సంఘం తరఫున కృతజ్ఞతలు తెలియజే శారు. ప్రాజెక్టుకు అవసరమైన మిగతా 300 కోట్ల రూపాయలు కూడా త్వరతిగతిన మంజూరు చేయించి త్వరగా కాలువపనులు పూర్తి అయ్యేటట్లు వారు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లమడ రైతుసంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

రహదారుల సొగసు చూడతరమా..!!

దాచేపల్లి మండలంలో రోడ్లు అధ్వానం

విశాలాంధ్ర-దాచేపల్లి: నగర పంచాయతీ సహా గ్రామీణ మండలంలో రోడ్లన్నీ సొగసు చూడతరమా అన్నట్లున్నాయి. దాచేపల్లి నుంచి ముత్యాలంపాడు, తంగెడ మీదుగా కృష్ణా నదీ వరకు వెళ్లే రోడ్డంతా ఛిద్రమైంది. కల్వర్టులు కూడా శిథిలమయ్యాయి. తంగెడకు సిమెంటు పరిశ్రమ రావడం, కృష్ణా నదిపై భారీ వంతెన నిర్మితమవడం తదితర కారణాలతో ఈ రోడ్డుపై ట్రాఫిక్ పూర్తిగా పెరిగింది. దానికి తోడు భారీ లోడు లారీల రాకపోకలు విపరీతంగా పెరిగాయి. తద్వారా ఆ రోడ్డంతా గుంతలమయమైంది. సిమెంటు పరిశ్రమల నుంచి వెళ్లే లారీల మూలంగానే ఈ పరిస్థితి. వాటి మేనేజ్‌మెంట్లు కూడా పట్టించుకోవడం లేదు. కనీసం గుంతలు పూడుద్దామనే ఆలోచన కూడా రాకపోవడం శోచ నీయం. ఈ రోడ్డు మీద వెళ్ళలేక తంగెడ ప్రయాణికులు సారంగపల్లి అగ్రహారం, మాదినపాడు మీదుగా దాచేపల్లి వస్తున్నారు. దాచేపల్లి నుంచి కారంపూడి వెళ్ళే మార్గంలో రోడ్డు దయనీయంగా ఉంది. గోతులకు చిరునామాగా మారింది. దాచేపల్లి నుంచి కొత్తూరు, కాట్రపాడు, రామాపురం వెళ్ళే రోడ్ల పరిస్థితి అంతంత మాత్రమే. తుమ్మల చెరువు నుంచి పెదగార్లపాడు వెళ్ళే రోడ్డు పరిస్థితి కూడా అంతే ఉంది. జాతీయ రహదారి నుంచి శ్రీనివాస పురం వెళ్ళే మార్గం అంతా తారు రోడ్డు కోసం ఎదురు చూస్తోంది. పొందుగల ఊర్లో ఉన్న జాతీయ రహదారి సగం నిర్మించి మిగతాదంతా వదిలేశారు. దాన్నుంచి స్థానికులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదేమంటే అధికారులు ఎప్పుడూ కారణాలు చెబుతున్నారే గానీ జనం పడే ఇబ్బందులను చూడడం లేదు. ప్రధాన రహదారులకు ఇరు వైపులా కూడా పెరిగిన చెట్లను తొలగించకపోతే ప్రమాదాలు ఇంకా పెరగనున్నాయి. గోతుల మయమైన ఈ రోడ్లపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. పలువురు మృత్యువాతకు గురి కావడంతో పాటు ఎంతో మంది తీవ్ర గాయాలైన సంఘటనలు కోకొల్లలు. సంబంధిత జిల్లా పరిషత్, రహదారులు భవనాల శాఖల అధికారులు దృష్టి సారించి పూర్తి స్థాయిలో వాటిని అభివృద్ధి చేయడం గానీ, లేకపోతే కనీసం మరమ్మతులు చేసినట్లయితే కొంత మేరకైనా సమస్య పరిష్కారం అవుతుంది. ఈ దిశగా అడుగులు వేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

బాల్య వివాహాలను నిర్మూలించాలి

విశాలాంధ్ర-తెనాలి : తెనాలిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం- 2025 కార్యక్రమాలు సోమవారం పలుచోట్ల ప్రారంభమయ్యాయి. ఐసిడిఎస్ ప్రాజెక్ట్, తెనాలి ఆధ్వర్యంలో తెనాలిలో పలుచోట్ల కార్యక్రమాలు నిర్వహించారు. 31వ వార్డులో అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ డాక్టర్ ఎం.సునీత మాట్లాడుతూ ప్రజలు బాల్యవివాహాలను నిర్మూలించేందుకు కృషి చేయాలని మహిళలు ప్రత్యేకంగా బాధ్యత వహించాలని చెప్పారు. అంగన్వాడి కేంద్రాలలో ప్రతి ఒక్కరూ ఈ రోజు నుండి 8వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు కొనసాగించాలని చెప్పా రు. 18సంవత్సరాలు నిండకుండా అమ్మాయిలకు, 21వ సంవత్సరాలు నిండకుండా అబ్బాయిలకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. బాల్యవివాహాలు చేసిన వారు, వివాహానికి హాజరైన వారందరూ శిక్షార్హులని చెప్పారు. ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలను నిర్మూలిస్తామని సిగ్నేచర్ కాంపెయిన్ నిర్వహించి అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వై.నాగమణి, సెక్టార్ సూపర్వైజర్, అంగన్వాడి కార్యకర్తలు శాంతకుమారి, రాహేలు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట

విశాలాంధ్ర-మాచర్ల: మహిళల అభివృద్ధికి సీఎం చంద్రబాబు ప్రభుత్వం కట్టుబడి ఉందని మాచర్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలకు అరుదైన గౌరవం టిడిపితోనే సాధ్యమన్నారు. నాటి ముఖ్య మంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు పురుషులతో పాటు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పిస్తే, ముఖ్యమంత్రి చంద్రబాబు స్థానిక సంస్థలైన జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పం చుల స్థానాల్లో పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కు కల్పించారని అన్నారు. అదేవిధంగా ఉద్యోగాల్లో మహిళలలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలకు 90 రోజులపాటు ప్రత్యేక శిక్షణ అందించి, 1లక్ష2వేల మంది మహిళలకు రూ. 225 కోట్లతో కుట్టు మిషన్లు అందజేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం గొప్ప విషయమన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరేలా ఆయా కార్పొరేషన్ల ద్వారా కోట్లాది రూపాయల నిధులను కేటాయించి ఉపాధికి చంద్రబాబు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్నికల హామీలలో భాగంగా మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ఉగాది నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తోపాటు, దీపం 2 పథకంలో భాగంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నట్లు గుర్తు చేశారు. చంద్రబాబు పాలనను ప్రజలు విశ్వసిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో మాచర్ల నియోజకవర్గంలో ఎన్నడూ జరగని అభివృద్ధి జరగనుందన్నారు. వంగేపరపు కోటేశ్వరరావు, తిక్కా కొండలు యాదవ్, దేవరశెట్టి బ్రహ్మం, గాజుల చిన్న ఆంజనేయులు, షేక్ మస్తాన్ ఉన్నారు.

CHANGE OF NAME

I, **ARUNA KUMARI VALLU (Old Name), W/o. PRASADA RAO VALLU,** resident of D.No: 8-13A, Kankatapalem, Bapatla-522317, A.P. I have changed my name as **ARUNA VALLU(New Name), W/o. PRASADA RAO VALLU,** Hereafter my name is known as **ARUNA VALLU(New Name), W/o. PRASADA RAO VALLU.**

ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్ పోయినవి

ప్రకాశం జిల్లా టంగుటూరు గ్రామానికి సంబంధించిన **పోతుల రామారావు భార్య ప్రేమ కుమారి, కుమార్తె హర్షితలకు** సంబంధించి, అనంతవరం గ్రామానికి సంబంధించిన భూముల ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు **01-03-2025**న టంగుటూరు నుండి ఒంగోలుకు మోటార్ బైకుపై వస్తుండగా మార్గమధ్యమంలో పోయినవి. **పోతుల ప్రేమ కుమారికి** సంబంధించిన భూమి డాక్యుమెంట్ నెంబర్లు **5228/1993,5229/1993,5415/1992,1946/1993,4699/1991,4701/1991,4717/1991,4713/1991,5349/1991,5454/1991,1087/1992,2539/1992,429/1992,2534/1992,** **పోతుల హర్షితకు** సంబంధించిన భూముల డాక్యుమెంట్ నెంబర్లు.**2935/2004,2936/2004,2937/2004,2938/2004,2939/2004,3044/2004,3045/2004,3046/2004,3047/2004,5083/1991,5350/1991,5351/1991,5352/1991,5408/1991,1955/1992,1956/1992,1957/1992,1960/1992,2581/1992,5234/1992,5236/1992,5346/1992,451/1994,791/1992,792/1992,833/1992,1081/1992,2538/1992,3432/1998,3433/1998** వి గా ఉన్నాయి. దొరికిన వారు క్రింది అడ్రస్‌కు తెచ్చి ఇవ్వగలరు.

బి.వంశీకృష్ణ
అడ్వకేట్, కేశవరాజు కుంట,
సచివాలయం అప్ స్టేర్స్, ఒంగోలు-523001
సెల్ నెంబర్: 7036100361

మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల

సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: మున్సిపల్ ఉద్యోగులు, కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా గుంటూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంత రావు, మున్సిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల రవికుమార్ మాట్లాడుతూ కూటమి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు కార్మికులకు అనేక హామీలు ఇచ్చారని కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత మరిచారని అన్నారు. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్‌ను రద్దు చేసి దాని స్థానంలో ప్రైవేట్ కంపెనీలకు, ఏజెన్సీలకు ఇచ్చే ఆలోచనలో ఉందని ఇప్పటివరకు కార్మికులకు ప్రతి నెల ఒకటోవ తేదీన జీతాలు, పి.ఎఫ్, ఇ.ఎస్.ఐలకు ఎటువంటి ఇబ్బంది లేదని, ఒకవేళ ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తే మున్సిపల్ ఆప్కస్ ఉద్యోగ, కార్మికుల జీవితాలతో వారు చెలగాటం ఆడుతారని కావున ప్రైవేట్ కంపెనీలకు, ఏజెన్సీలకు అప్పగించరాదని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆప్కస్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వాలు వారి ఉద్యోగాలను పర్మినెంట్ చేస్తాయని ప్రకటించిన హామీ హామీగానే మిగిలిపోయింది తప్ప ఆచరణలో లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకపక్క నగరంలో జనాభా సంఖ్య పెరిగిపోతున్న కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం, నగర కమిషనర్ మాత్రం పారిశుద్ధ్య పనులు కార్మికుల సంఖ్యను మాత్రం పెంచడం లేదని వాపోయారు. అదేవిధంగా చాలా

- అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్‌ను యథావిధిగా కొనసాగించాలి
- కలెక్టరేట్ వద్ద ఏఐటీయూసీ నాయకులు, కార్మికులు నిరసన

సంవత్సరాలపాటు విధులు నిర్వహిస్తు మరణించిన కార్మికుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆప్కస్ ఉద్యోగ, కార్మికుల రిటైర్మెంట్ వయస్సును 62 సంవత్సరాలకి పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ యూనియన్ నగర కార్యదర్శి కోట మాలాద్రి, మంగళగిరి పట్టణ కార్యదర్శి దుర్గారావు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా స్కూల్ స్వీపర్ల వేతనాలను పెంచలేదని వారికి జీతాలు పెంచి న్యాయం చేయాలనీ, అదేవిధంగా కార్మికులకు అన్ని ప్రభుత్వ పథకాలను అమలు చేయాలనీ, బదిలీలుగా పని చేస్తున్న కార్మికులను రెగ్యులర్ కార్మికులుగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు శ్రీధర్, రమేష్, మంగ, బాలాజీ, వెంకటేశ్వర్లు, మాధవి, భూలక్ష్మి, బుజ్జి, సువార్తమ్మ, కోటేశ్వరరావు, వీరయ్య, మలమ్మ, నవీన్, దిలీప్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నివాసయోగ్యమైన ప్రాంతాలలో ఇంటి స్థలాలు ఇవ్వాలి: సీపీఐ

విశాలాంధ్ర-మంగళగిరి: నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని కోరుతూ సీపీఐ నాయకులు లబ్ధిదారులతో కలిసి అర్జీలను సచివాలయ అడ్మిన్‌కు అందజేశారు. సోమవారం మంగళగిరి మండలం నవులూరు గ్రామంలోని మక్కవారిపేటలో సచివాలయా అడ్మిన్ కు నిరుపేదలకు ఇంటిని వేసే స్థలాలతో పాటు ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరుపేదలకు నివాస యోగ్యమైన ప్రాంతాలలో ఇంటి స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా అనేక ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని వారు కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాచకొండ శివ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికడదాం

విశాలాంధ్ర-దాచేపల్లి: సమాజంలో బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు ప్రజలను కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాలతో సోమవారం దాచేపల్లి, నారాయణపురం ప్రాంతాల్లో ప్రదర్శన నిర్వహించారు. కిశోర బాలికలు, మహిళలపై తరచూ జరుగుతున్న లైంగిక వేధింపులు, అత్యాచారాలను ఖండించారు. ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఆ తర్వాత తల్లులకు మొక్కలు పంపిణీ చేశారు. అదేవిధంగా మరికొన్ని మొక్కలను పలు చోట్ల నాటారు. ఈ కార్యక్రమాల్లో దాచేపల్లి, నడికుడి, కేసానపల్లి సెక్టార్ల సూపర్ వైజర్లు శ్రీలక్ష్మి, వరలక్ష్మీ, అరుణశ్రీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గంజాయి విక్రేత అరెస్ట్

విశాలాంధ్ర-తాడేపల్లి: గుంటూరు జిల్లా ఎస్పీ యస్. సతీష్ కుమార్ ఉత్తర్వుల మేరకు, మంగళగిరి నార్త్ డీఎస్పీ సిహెచ్. మురళి కృష్ణ నేతృత్వంలో తాడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి తాగుతూ అమ్ముతున్న ముద్దాయిని తాడేపల్లి సిఐ బి.కళ్యాణ్ రాజు సిబ్బందితో కలిసి సోమవారం అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణాజిల్లా గుమ్మడి సాయి కుమార్ (సాయ) నాగరాజు(21) విజయవాడకు చెందిన వ్యక్తి అని తాడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి తాగుతూ అమ్ముతున్న వారిపై గట్టిగా పెట్టినట్లు తెలిపారు. తాడేపల్లి టౌన్, సీతానగరం, రైల్వే బ్రిడ్జ్ వద్ద ముగ్గురు వ్యక్తులు గంజాయి అమ్ముతుండగా, ఒక వ్యక్తికి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. విజయవాడకు చెందిన కోటి, ఉండవల్లికి చెందిన మహేష్ అను ఇద్దరు తప్పించుకున్నారని, త్వరలో వారిని పట్టుకుంటామని అన్నారు. 1050 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

అక్షరాస్యత పెరుగుదలే లక్ష్యం

విశాలాంధ్ర-రెంటచింతల: వెనుకబడిన పల్నాడు ప్రాంతంలో అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న నిరక్షరాస్యతను రూపుమాపేందుకు దళితుల్లో విద్య ద్వారా సామాజిక సమనత్వం, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా కార్డ్స్ సంస్థ సామాజిక బాధ్యతగా గత 40 సంవత్సరాలుగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ అక్షరాస్యతకు కృషి చేస్తోందని సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్ అన్నారు. సోమవారం స్థానిక ఎస్సీ కాలనీలో కార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రవేశ దరఖాస్తులపై అవగాహన కార్యక్రమం జరిగింది. బాలబాట కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రవేశ మోడల్ పేపర్‌ను ఆయన విడుదల చేసి మాట్లాడారు. విద్య ద్వారా దళితుల జీవితాల్లో మార్పు వస్తుందని పేర్కొంటూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుని వచ్చిన అవకాశాన్ని సద్వినియోగంపరచుకోవాలని సూచించారు. ఎంట్రన్స్ పరీక్ష ఏప్రిల్ 4వ తేదీన ప్రభుత్వం నిర్వహిస్తున్నందున మోడల్ పేపర్‌ను విద్యార్థులకు అందజేస్తున్నామని సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ చదువుపై దృష్టి సారించి విద్యార్థులు సీటు సాధించుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏసీవో వేల్పుల రవి, దోరడ్ల సుధాకరుడు తదితరులు పాల్గొన్నారు.

సినీ వ్యామోహంతో మోసాలకు గురికాకండి



విశాలాంధ్ర-తెనాలి : సినిమా వ్యామోహంతో వెండితెరపై వెలిగిపోవాలనే మోజుతో చాలా మంది మోసాలకు గురవుతున్నారని, వారు అప్రమత్తంగా ఉండాలని, ఔత్సాహిక నటీనటులకు మా-ఏపీ వ్యవస్థాపకులు, సినీ దర్శకులు దిలీప్ రాజా పిలుపునిచ్చారు. సోమవారం పెదరావూరు ఫిల్మ్ స్టూడియోలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరు, విజయవాడ, ఒంగోలు, విశాఖపట్నం, తిరుపతి పట్టణాలలో ఆడిషన్ల పేరుతో నకిలీ నిర్మాతలు లక్షల్లో డబ్బు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గుంటూరు పట్టణంలో సినీదర్శకులమంటూ పత్రికల్లో ప్రకటనలు వస్తున్నాయని వాటిని నమ్మకూడదని ప్రజలు ఆలోచించాలని చెప్పారు. సినిమా షూటింగ్ అంటే లైట్లు, జిమ్మిజిబ్, క్రేన్, ట్రాక్ ఇలా 24 శాఖల టెక్నీషియన్లు ఉంటారని చెప్పారు. చిన్న సినిమాలకు భూకంపం వచ్చి బీటలు వారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సినిమాలు తీయడం కన్నా రిలీజ్ చేయించుకోగల శక్తి వుంటేనే సినిమాలు తీయడం సముచితమని నేటి యువతకు సలహా ఇచ్చారు. ఎంతో మంది మోసపోతున్నట్లు తెలియడం వలన అప్రమత్తత కోసం ఈ సలహా ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.

ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జరిగే

ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: అనేక సమస్యలతో దుర్భరమైన జీవితాలు వెళ్లబుచ్చుతున్న ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మార్చి 4న రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మంగ శ్రీనివాసరావు, ఆకిటి అరుణ్ కుమార్ సోమవారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చినటువంటి హామీ ప్రకారం వాహన మిత్ర పథకం రూ.15,000 తక్షణమే ఆటో కార్మికులకు ఇవ్వాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, జీవో నెంబర్ 21,31 లను రద్దు చేయాలని తదితర న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గుంటూరు కలెక్టర్ కార్యాలయం ముందు జరుగుతున్నటువంటి ధర్నా కార్యక్రమంలో గుంటూరు జిల్లాలోని ఆటో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

జర్నలిస్టుకి ఏపీయూడబ్ల్యూజే నాయకులు పరామర్శ

విశాలాంధ్ర-మాచర్ల: ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స పొందిన విలేఖరి పేరుపోగు బాబూరావును ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామమూర్తి, ఆ సంఘం జిల్లా నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీరామమూర్తి మాట్లాడుతూ బాబూరావుకు ఏపీయూడబ్ల్యూజే అండగా ఉంటుందన్నారు. అధైర్య పడవద్దని బాబూరావుకు మందులకు అయ్యే ఖర్చులను యూనియన్ తరపున అందిస్తామన్నారు. అనంతరం రూ.10వేలను ఆర్థిక సహాయంగా అందించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు మాగులూరి రాంబాబు, పఠాన్ జాన్ ఖాన్, పులుసు శ్రీనివాసరెడ్డి, మాచర్ల నియోజకవర్గ కమిటీ సభ్యులు బచ్చు రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థినిలకు అవగాహన

విశాలాంధ్ర-పెదనందిపాడు: అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ప్రత్తిపాడు సీఐ నాగేశ్వరరావు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించి పెదనందిపాడు లోని వివిధ పాఠశాలల్లోని విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మధుపవన్, హెడ్ కానిస్టేబుల్ రాము, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-దాచేపల్లి: ఇంటర్ పరీక్షల్లో భాగంగా ద్వితీయ సంవత్సరం పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. తొలి రోజు తెలుగు, హిందీ, ఉర్దూ పరీక్షలకు 392 మందికి గాను 386 మంది విద్యార్థులు హాజరయ్యారు. చీఫ్ సూపరింటెండెంట్ బొబ్బిలి వెంకటేశ్వర్లు, డిపార్ట్ మెంటల్ ఆఫీసరు శివనాయక్ పర్యవేక్షించారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com మంగళవారం 04 । మార్చి । 2025

అనుమానాస్పదంగా యువకుడి మృతి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : యువకుడు అనుమానాస్పద మృతి చెందిన సంఘటన సోమవారం పట్టణంలోని సూర్యలంక రోడ్డులో చోటు చేసుకుంది. మృతుడు రాజస్థాన్‌కు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు.బాపట్ల పట్టణంలోని స్టేట్ బ్యాంక్ వద్ద ఉన్న సెల్ పాయింట్‌లో పని చేస్తున్నట్లు తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

వరిగడ్డి దగ్ధం

విశాలాంధ్ర - పర్చూరు : మండలంలోని వీరన్నపాలెం గ్రామపంచాయతీ వద్ద వరిగడ్డి ట్రాక్టర్‌తో వెళుతుండగా విద్యుత్తు వైర్లు తగిలాయి. మంటలు వ్యాపించగా అప్రమత్తంమైన ట్రాక్టర్ డ్రైవర్ గడ్డిని రోడ్డుపై వదిలి ట్రాక్టర్‌ను పక్కకు తీశాడు.వరిగడ్డి పూర్తిగా దగ్ధమైనది.మనుషులకు ఎలాంటి ప్రమాదం లేదు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - నిజాంపట్నం : సమాజంలో జరుగుతున్న విషయాల గురించి విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని నిజాంపట్నం ఎస్సై కె.తిరుపతిరావు సూచించారు.బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఆదేశాల మేరకు మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా నిజాంపట్నం ఎస్సై కె.తిరుపతిరావు అధ్యక్షతన సోమవారం మండల కేంద్రమైన నిజాంపట్నంలోని ఆక్స్‌ఫర్ట్ స్కూల్‌లో విద్యార్థులకు లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడంలో పురుషుల యొక్క ఆవశ్యకత గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు.విద్యార్థులు వ్యాసరచన పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరచాలని ఎస్సై తిరుపతిరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : అంతర్జాతీయ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని రామకృష్ణాపురంలోని పేర్లి సునీల్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్‌లో జిల్లా స్థాయి సదస్సును సోమవారం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డిఎల్ఎటిబి వైద్య అధికారి డాక్టర్ సాధిక్ హాజరై అంతర్జాతీయ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం పురస్కరించుకొని క్షయ వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించినచో పూర్తిగా నిర్మూలించ వచ్చని పేర్కొన్నారు.హెచ్ ఈఓ కృష్ణ రెడ్డి మాట్లాడుతూ రెండు వారలకు మించి దగ్గు, జ్వరం ఉన్న వ్యక్తులను గుర్తించి వారికి పరీక్షల ద్వారా వ్యాధిని గుర్తించాలని సూచించారు.కళాశాల చైర్మన్ పేర్లి సునీల్ మాట్లాడుతూ నర్సింగ్ విద్యార్థినులు నిబద్ధతతో పనిచేసి క్షయ వ్యాధిని తరిమి కొట్టలన్నారు.నర్సింగ్ విద్యార్థినులుకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బ్రహం,మల్లికార్జునరావు, నరేంద్రబాబు, ప్రపుల్ల,దీప్తి,కార్తీక్,ధనుంజయరావు,మేరి,కళాశాల సిబ్బంది రత్నాకర్, ఆశా,సుష్మా,వాసంతి,అంజమ్మ,పిఎస్‌కే కాలేజ్,బీఎస్సీ నర్సింగ్,సుశీల స్కూల్ ఆఫ్ జీఎన్ఎం విద్యార్థినులు పాల్గొన్నారు.

ఏకేయూ పరిశోధక నిబంధనావళి పుస్తకం ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఒంగోలు: నూతనంగా ఏర్పడిన ఆంధ్ర కేసరి యూనివర్శిటీ నందు ప్రస్తుతం పరిశోధనల కోసం చేరిన స్కాలర్లు, వారికి అనునిత్యం సూచనలు, సలహాలను అందించనున్న రీసెర్చ్ డైరెక్టర్లకు దిక్సూచిగా ఉపయోగ పడనున్న " ఆంధ్ర కేసరి యూనివర్శిటీ పరిశోధక నిబంధనావళి " పుస్తకాన్ని సోమవారం సాయంత్రం స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వి.సి ఛాంబర్ నందు ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరి బాబు తదితరులు లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వి.సి.ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ ఈ పరిశోధక నిభందనావళి పుస్తకం ప్రస్తుత సమయంలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ పరిధిలో నూతనంగా పరిశోధక విద్యార్థులుగా చేరిన రీసెర్చ్ స్కాలర్లకు, అదే సమయంలో రీసెర్చ్ గైడ్లకు ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. అంతే కాకుండా యూనివర్సిటీ పరిధిలో రీసెర్చ్ విభాగం నందు భవిష్యత్ అవసరాల కోసం ఈ నిభంధనావళి అందరికీ మార్గ దర్శకంగా పని చేస్తుందని అన్నారు. ఏ.కే.యూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు మాట్లాడుతూ ఆంధ్ర కేసరి యూనివర్శిటీ పరిధిలో పరిశోధకులకు, పరిశోధనలో భాగస్వాములుగా ఉన్న రీసెర్చ్ డైరెక్టర్లను దృష్టిలో ఉంచుకుని పూర్తి స్థాయిలో నిబంధనలను పేర్కొంటూ తయారు చేసిన ఆంధ్ర కేసరి యూనివర్శిటీ పరిశోధక నిభంధనావళి అన్ని డిపార్టుమెంటు లకు చెందిన స్కాలర్లకు, గైడ్ లకు మార్గనిర్దేశనంగా ఉపయోగ పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రస్తుత విద్యా సంవత్స రంలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ పరిధిలో గల ఏ.కే.యూ ప్రాంగణం తోబాటు మరో మూడు పరిశోధనా కేంద్రాల ద్వారా వివిధ అంశాలలో మొత్తం 52 మంది పరిశోధక విద్యార్థులు చేరి తమ పరిశోధనలను కొనసాగిస్తున్నట్లు ఆంధ్ర కేసరి యూనివర్శిటీ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.నిర్మలామణి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్, ఏ.కే.యూ రీసెర్చ్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ప్రొఫెసర్ గుత్తి రాజ మోహన్ రావు, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ విభాగం డైరెక్టర్, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలా మణి, ఏ.కే.యూ సి.డి.సి డీన్ ప్రొఫెసర్ సోమ శేఖర తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఇంటర్మీడియట్ పరీక్షలు

- మాల్ ప్రాక్టీస్‌కి పాల్పడిన,సహకరించిన కఠిన చర్యలు

- జిల్లా అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్

విశాలాంధ్ర - బాపట్ల : ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరిగేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ తెలిపారు.సోమవారం చీరాలలోని ఎకెపి & పికె జూనియర్ కళాశాల,వి.ఆర్.ఎస్ & వై.ఆర్.ఎన్ కళాశాలలోని ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్షా కేంద్రాలను అడిషనల్ ఎస్పీ స్వయంగా సందర్శించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు.అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ మాల్ ప్రాక్టీస్ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని,పరీక్ష పూర్తయిన తరువాత సీల్ వేసిన సమాధాన పత్రాలను తగిన ఎస్కార్ట్‌తో సంబంధిత కార్యాలయాలకు చేర్చాలని ఆదేశించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 36 పరీక్ష కేంద్రాలలో సోమవారం నుండి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభమయ్యాయన్నారు. ప్రతి ఒక్క పరీక్ష కేంద్రం వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉందన్నారు. దగ్గరలో ఉన్న జిరాక్స్ షాప్‌లు,ఇంటర్నెట్ సెంటర్‌లను పరీక్షలు జరుగుతున్న సమయంలో మూసివేయాలని ఆదేశించామని తెలిపారు.పరీక్ష కేంద్రాలలోకి ప్రవేశించే ప్రతి ఒక్క అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమతించడం జరుగుతుందన్నారు.సెల్ ఫోన్‌లు,స్మార్ట్,డిజిటల్ వాచ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదన్నారు.ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేందుకు పటిష్ట చర్యలు తీసుకున్నామని అడిషనల్ ఎస్పీ తెలిపారు.

చిట్యాల వెలుగొండారెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండలం పరిధిలోని హాజీపురం మరియు దాసర్లపల్లి గ్రామంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త చిట్యాల వెలుగొండారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చిట్యాల సుధాకర్‌రెడ్డి మరియు చిట్యాల విజయభాస్కర్ రెడ్డి పలు ఆర్థిక సహాయాలు అందచేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో హాజీపురం ఎస్సీ కాలనీలో దారా జకరయ్య కుటుంబాన్ని పరామర్శించి 12వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయటం జరిగింది.అనంతరం దాసర్లపల్లి ఎస్సీ కాలనీలో బొజ్జ ప్రకాశం కుటుంబాన్ని పరామర్శించి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ సందర్భంగా చిట్యాల విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో పేద ప్రజలకు ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే చిట్యాల వెలుగొండారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సహాయం చేయబడుతుందని వారు తెలిపారు.కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి,సర్పంచ్ మధుసూదన్ రెడ్డి,గురు ప్రసాద్, గాయం సుధాకర్ రెడ్డి, రావి తిరుపతిరెడ్డి, నాగార్జున రెడ్డి,నందనవనం ఎంపీటీసీ నారాయణ స్వామి,రాజు, సర్పంచ్ చిన్న,వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ లింగేశ్వరరావు, ఆవులు మల్లయ్య,దేవిరెడ్డి ప్రసాద్ రెడ్డి,వెంకటస్వామిరెడ్డి, వెంకటేష్, రాజారావు,సుందరు జగదభి కొండంరాజు,కోటపాటి మోహన్ రెడ్డి,కాటమరాజు, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

లివర్ పాథాలజీ క్విజ్‌లో దివ్య ప్రతిభ

విశాలాంధ్ర-ఒంగోలు : మంగళగిరి ఎయిమ్స్‌లో జరిగిన లివర్ పాథాలజీ క్విజ్ అంశంలో ఒంగోలు మెడికల్ కాలేజీ విద్యార్థులు తృతీయ బహుమతి అందుకున్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన ఈ పోటీలో వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఆర్ దివ్య తృతీయ బహుమతి అందుకున్నారు. ఈ బహుమతి సాధించడం పట్ల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండల రావు, ప్రొఫెసర్ ప్యాథాలజీ డాక్టర్ సుధాకర్ అభినందించారు. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ చూపిస్తున్న విధానం అందరికీ స్ఫూర్తిదాయకమని ప్రొఫెసర్‌లు సిబ్బంది అభినందించారు.

దివ్యాంగుల జంటకు వివాహం

విశాలాంధ్ర-ఒంగోలు : సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు షేక్ షహనాజ్ సర్దార్ భాష దంపతులు ఆధ్వర్యంలో ఒంగోలు కర్నూల్ రోడ్‌లో ట్రస్టు కార్యాలయం నందు దివంగులైన వరుడు కన్నా శ్రీనివాసరావు వధువు మేకల దివ్యలకు క్రిస్టియన్ సంప్రదాయ ప్రకారం ఫాదర్ ఘనంగా వివాహం జరిపించారు. ఈ వివాహక కార్యక్రమంలో పాల్గొన్న మానవతా సేవా సంస్థ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ సూర్య ట్రస్టులో గత ఆరు సంవత్సరాలుగా ఉంటున్న గాయకుడు శ్రీనివాసరావు గుడ్ న్యూస్ మినిస్ట్రీ అందుల పాఠశాల నందు ఉన్న మేకల దివ్య కు ఈరోజు ట్రస్ట్ ఆధ్వర్యంలో వివాహం జరిపించారు వీరు పుట్టు గుడ్డి ఇద్దరు డిగ్రీ చదివారు. శ్రీనివాసరావు గాయకుడుగా బాగా రాణిస్తున్నాడు దివ్య జిడిసిసి సొసైటీ బ్యాంక్ నందుఉద్యోగం చేస్తుంది. వారు ఇరువురికి అన్నీ తామై ట్రస్టు వారు మానవత్వంతో ఘనంగా వివాహం జరిపించి వారిని ఒక ఇంటి వారుగా చేయడం అభినందనీయం వధూవరులను పెద్దలు సినీ నటులు బీసీ సమైక్య సమితి రాష్ట్ర అధ్యక్షుల సినీ నటులు దన్నారపు మస్తాన్రావు షాబానా భాను. వాసవి క్లబ్ నాయకులు నేరెళ్ల శ్రీనివాసరావు. జనసేన రావు తోపాటు ట్రస్టులోని దివ్యాంగులు పాల్గొని వధువులను ఆశీర్వదించారు అనంతరం విందుభోజనం ఏర్పాటు చేశారు.